





మఘ 1,2,3,4 పా॥
పుబ్బ 1,2,3,4 పా॥
ఉత్తర 1వ పాదము

# సింహారాశి

ఆదాయం : 02
వ్యయం : 11
రాజ్యపూజ్యం : 2
అవమానం : 2

(మీ పేరులోని మొదటి అక్షరం "మా,మీ,మూ, మే,మో,టా,టీ, టూ,టే" అను అక్షరములలో ఒకటి అయినచో మీది సింహారాశి

visit our website : www.oursubhakaryam.com

ఈ సంవత్సరం ఈ రాశివార్కి మిశ్రమ ఫలితాలు ఏర్పాడును. ధనాదాయమార్గ కొద్దిగా సమస్యలు కల్గించినప్పటికీ అవసరములకు ధనం సర్దుబాటు జరుగును. ధనవ్యయం వేగంగా ఉండును. సంతానానికి సంంధించిన విషయాలు సమస్యలు కలిగించును. ఉద్యోగ, వ్యాపార, వృత్తి జీవనము వార్లకు వారివారి జీవన విధానములలో పెద్ద మార్పులుండవు. నూతన కార్యములు కష్టముతో విజయం పొందును. శ్రమకు తగిన ఫలితం ఉండదు. పలుకుబడి తగ్గును. అకారణంగా విమర్శలకు గురి అగుదురు. సంవత్సరం మధ్య భాగంలో ఒక మంచి జరుగును. నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు గట్టి ప్రయత్నముల తదుపరి జయం పొందును.

**మార్చి 2010 :** ఈ మాసంలో వ్యవహారాలు, వ్యాపారాలు, వ్యక్తులు ఆశించిన లాభములను కల్గించవు. ఆదాయం తగ్గును. ఈ మాసంలో ధన సంబంధమైన విషయాలు ప్రతికూలం. ధన సమస్యలు అధికం. ధన నష్టం సంభవించు సూచన. గృహనిర్మాణ విషయాలకు ప్రతికూలం. ఈ మాసంలో మానసిక ఒత్తిడి అధికంగా ఉండును. సంతానానికి సంబంధించిన విషయాలు ప్రతికూలం.

**ఏప్రియల్ 2010:** ఈ మాసంలో ధన సమస్యలు తగ్గును. మానసిక ఒత్తిడి తగ్గును. సమస్యలు పరిష్కారమగును. దూర ప్రాంత జీవనము ఆశించువారి ఆశలు నెరవేరును. పితృవర్గంవార్కి శుభం జరుగును. రావలసిన ధనము చేతికి వచ్చును. అపరిష్కారముగాఉండిపోయిన సమస్యలు ఈ మాసంలో పరిష్కారమగును. అవివాహితుల వివాహ ప్రయత్నాలు సఫలమగును.

**మే 2010:** ఈ మాసంలో నూతన ఆలోచనలు ఎలాంటి ప్రతి ఘటనలు లేకుండా అమలు జరుగును. వ్యాపార, వృత్తులు, ఉగ్యోగుల జీవన విధానములో అతి చక్కటి మంచి ఫలితాలు ఏర్పడును. ఫ్యాక్టరీ ఉత్పత్తిలకు మంచి డిమాండ్. స్పెక్యులేషన్ లాభించును. అవివాహితుల వివాహ ప్రయత్నం లాభించును. పుణ్యక్షేత్ర సందర్శన. దూర ప్రాంత ధనాదాయ ప్రాప్తి. విద్యార్ధులకు ఆశించిన విద్య ప్రాప్తి.

**జూన్ 2010 :** ఈ మాసంలోకూడా క్రితం మాసంలోవలె మంచి శుభ ఫలితాలు ఏర్పడును. ఆశించిన, రావలసిన ధనము చేతికి వచ్చును. శత్రు విజయం. కోర్టు వివాదాలు అనుకూలం. అపరిష్కార సమస్యలు పరిష్కారమగును. పట్టుదలతో కార్యములు విజయం పొందును. ధన వ్యయం పెరుగును. నూతన వాహన కోరిక నెరవేరును. బంధువర్గాలు, సోదరవర్గాల సహకారం లభించును.

**జూలై 2010 :** ఈ మాసంలో నమ్మకద్రోహం ఏర్పడును. నమ్మినవారి వలన, అతి నమ్మకంతో చేసినపనలు, నిర్ణయాలువలన నష్టం లేదా నమ్మక ద్రోహం జరుగు సూచన. ఈ మాసంలో ధనాదాయం చాలా బాగుండును. రావలసిన ధనము చేతికి వచ్చును. ఆరోగ్య సమస్యలు ఈ మాసంలో తొలగును. సంతాన లేమి కల్గిన దంపతుల సంతాన ప్రయత్నాలు సఫలమగును. నూతన విజ్ఞానం ప్రాప్తి. నూతన ఆలోచనలు ఏర్పడున.

**ఆగస్టు 2010 :** ఈ మాసంలో ధనదాయం బాగుండును. లాభకరమైన జీవనము. కళత్ర విషయాలు ప్రతిఘటన. వ్యక్తిగత జీవనంలో అపశ్రుతులు. పెద్దవయసువార్కి కిడ్నీ సంబంధమైన సమస్యలు. వాహన ప్రమాద సూచన. వ్యాపార, వ్యవహారాలు బాగుండును.

**సెప్టెంబర్ 2010 :** ఈ మాసంలో సమస్యలు తొలగును. నూతన మార్గాలు. నూతన ఆదాయ ప్రయత్నాలు విజయవంతమగును. నమ్మకమైన విషయాలలో మంచి ఫలితాలు ఏర్పడును. నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు విజయం పొందును. పుణ్యక్షేత్ర సందర్శన. నూతన వాహన కోరిక నెరవేరును. బంధువుల కలయిక. సంతోషాన్ని కలిగించే ఆకస్మిక సంఘటనలు జరుగును.

**అక్టోబర్ 2010 :** ఈ మాసంలో నూతన గృహనిర్మాణం, నూతన భూ సంబంధమైన ఆశలు నెరవేరును. పలుకుబడి పెరుగును. సోదరవర్గం వారితో విభేదాలు స్త్రీ సంబంధమైన విషయాలు ప్రతిఘటన. విద్యార్ధులకు తగిన ఉత్తమ ఫలితాలు. ధనాదాయం బాగుండును. కాని ధనము అనవసర ఖర్చులకు అధికంగా వినియోగమగును. ఉద్యోగ, వ్యాపార, వృత్తులలోని వార్కి ప్రోత్సాహ వాతావరణ ఏర్పడును.

**నవంబర్ 2010 :** ఈ మాసంలో ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలు సమస్యలు కలిగించును. ఈ మాసంలో ధన సంబంధమైన వ్యవహారాలు ప్రతికూలం. నూతన వ్యవహారాలు, కార్యరూపం ధరించవు. సోదర వర్గంవారి సహాయం లభించును. పెద్ద వయసువారిలో కొంత మందికి వెన్నుపూస సంబంధమైన సమస్యలు ఏర్పడు సూచన. వ్యక్తిగత సుఖ సంతోషములు తగ్గును.

**డిసెంబర్ 2010:** ఈ మాసంలో ధన సంబంధమైన సమస్యలు కొంత తగ్గును. వ్యాపార, వ్యవహారాలలో అనుకూల వాతావరణం ఏర్పడును. సంతానము వలన కొద్దిపాటి లాభప్రాప్తి. ధన వ్యయము కొనసాగును. అవసరములకు ధనము సర్దుబాటు జరుగును.

**జనవరి 2011 :** ఈ మాసంలో సమస్యలతో ప్రారంభమగును. ఆశించిన పనులలో విజయం, ప్రోత్సాహం తగ్గును. వ్యాపార, వ్యవహారాలు సామాన్యం. ఈ మాసం 14వ తేదీ తదుపరి అనుకూలత ఏర్పడును. బంధువులలో సమస్యలు కలుగును. ప్రతీపని అతి కష్టంతో కొనసాగును. ఒంటరి పోరాటం ఏర్పడును.

**ఫిబ్రవరి 2011 :** ఈ మాసంలో ఆకస్మిక శత్రుత్వాలు మరియు ఆకస్మిక ప్రమాదాలు జరుగు సూచన. జాగ్రత్తగా ఉండవలెను. నమ్మినవారి వలన నమ్మక ద్రోహం జరుగు సూచన. కోర్టు పోలీసు స్టేషన్ వ్యవహారాలు జరుగు సూచన. ధన వ్యయము కొనసాగును. ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలు సామాన్యం.

**మార్చి 2011 :** ఈ మాసంలో వైవాహిక జీవనంలో కొద్దిపాటి సమస్యలు. గత కాలంలో ఏర్పడిన సమస్యలు, కోర్టు వ్యవహారాలు పరిష్కారమగును. నూతన వ్యవహారాలు విఘ్నములతో సమస్యలు కలిగించును. బంధువులు, స్నేహితుల సహకారం లోపించును. పుణ్యక్షేత్ర సందర్శన చేయవలెను.

సమస్త జ్యోతిష్య అవసరాలకు, ఆధ్యాత్మిక విషయాలకు, శుభముహూర్తాలకు
సందర్శించండి

http://www.oursubhakaryam.com